## ధాన్యం లారీ సీజ్

### -ఏపీ నుండి తెలంగాణకు అక్రమ రవాణా



**టీ మీడియా, డిసెంబర్ 3,మధిర:**ఉదయం దేశినేనిపాలెం వ్యవసాయ చెక్ పోస్ట్ వద్ద ఆంధ్రప్రదేశ్ నుండి అక్రమంగా తెలంగాణలోకి అక్రమ అనుమతులతో తెలంగాణ ప్రభుత్వం రైతులకు సన్న వడ్లకు ఇస్తున్న బోనస్ కొరకు అక్రమంగా తెలంగాణలో అమ్మటానికి వస్తున్న లారీని ధాన్యం లోడుతో సహా పట్టుకుని చెక్పోస్ట్ డ్యూటీలో ఉన్నవ్యవసాయవిస్తరణాధికారి ,రెవెన్యూఅధికారులసమక్షంలో ఇరువురుపంచులసమక్షంలోపంచనామా చేసి అట్టి లారీ డ్రైవర్ పై సంబంధిత వ్యక్తులపై తగు చర్య కొరకు ఫిర్యాదు ఇవ్వగా మధిర టౌన్ ఎస్ హెచ్ ఓ డి రమేష్ కేసు నమోదు చేసి అట్టి దాన్యం లారీని సీజ్ చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నాచారం అభివృద్ధికి పెద్దపీట..

### -పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే



**టీ మీడియా, డిసెంబర్ 3,ఉప్పల్ :** ఉప్పల్ నియోజకవర్గం నాచారం డివిజన్లోని పలు అభివృద్ధి పనులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జెన్ తో కలిసి ప్రారంభించారు. కార్పొరేటర్ నిధుల నుండి కోటి 85 లక్ష రూపాయలతో పలు కాలనీలలో సిసి రోడ్లు పార్కుల అభివృద్ధి రెడ్డి సమాధిక వాటిక వంటి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు తూచా తప్పకుండా నెరవేర్చడమే తమ లక్ష్యం అన్నారు.డివిజన్లోని ప్రజలకు కావలసిన మౌలిక వసతులు పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను కూడా త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు డిఈ బాలకృష్ణ ఏఈ వినీత్ టిఆర్ఎస్ గ్రేటర్ నాయకులు సాయిజెన్ శేఖర్ నాచారం డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

## కారులో మంటలు..

### -క్షణాల్లో బయటపడ్డ ప్రయాణికులు



**టీ మీడియా, డిసెంబర్3,రంగారెడ్డి:** జిల్లాలోనికడ్తాల్ మండలం మక్తమాదారం గేటు సమీపంలో బుధవారం ఉదయం కారులో మంటలు చెలరేగడంతో నలుగురు ప్రయాణికులు తృటిలో తప్పించుకున్నారు. వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి వచ్చే లోపే కారు పూర్తిగా కాలిపోయింది. నలుగురు ప్రయాణికులు హైదరాబాద్‌కు వెళ్తుండగా కారులో మంటలు చెలరేగాయి. కారులో మంటలు క్షణాల్లో చెలరేగడంతో ప్రయాణికులు వాహనం నుంచి బయటకు దూకగలిగారు. కారులో షార్ట్ సర్క్యూట్ జరగడం వల్లే ప్రమాదం జరిగిందని అనుమానిస్తున్నారు.



## 12 మంది మావోయిస్టుల మృతి..

### -ముగ్గురు డీఆర్జీ సిబ్బంది కూడా

**టీ మీడియా, డిసెంబర్3,బీజాపూర్ :**ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్–దంతేవాడ సరిహద్దులో మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ సిబ్బంది మరణించగా.. మరొకరు గాయపడ్డారు. దక్షిణ ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ డివిజన్‌లోకి భద్రతా బలగాలు సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన కాల్పుల్లో ఇప్పటి వరకు 12 మంది మావోయిస్టుల మృతదేహాలను సంఘటనా స్థలం నుంచి రికవరీ చేశారు. బీజాపూర్ పోలీస్ సూపరింటెండెంట్ డాక్టర్ జితేంద్ర యాదవ్ మాట్లాడుతూ డీఆర్జీ దంతేవాడ, బీజాపూర్ బృందాలు, ఎస్‌టీఎఫ్, కోబ్రా యూనిట్లు సంయుక్తంగా సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించాయి.దట్టమైన అటవీ ప్రాంతంలో మావోయిస్టుల గురించి కూంబింగ్ చేస్తున్న క్రమంలో.. బలగాల రాకను గుర్తించిన మావోలు కాల్పులు జరిపారు. ఆ తర్వాత భద్రతా బలగాలు సైతం ధీటుగా బదులిచ్చాయి. ఎన్‌కౌంటర్‌ను బస్తర్ రేంజ్ ఐజీ సుందర్ రాజ్ పీ ధ్రువీకరించారు. సంఘటనా స్థలం నుంచి ఎస్ఎల్ రైఫిల్స్, 303, ఇతర ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లుగా ధ్రువీకరించారు. చనిపోయిన మావోయిస్టులను గుర్తించే పనిలో ఉన్నట్లు అధికారులు తెలిపారు.ఎన్‌కౌంటర్‌లో హెడ్ కానిస్టేబుల్ మోను వడాడి, కానిస్టేబుల్ దుకారు గొండే, కానిస్టేబుల్ రమేశ్ సోరీ ప్రాణాలు కోల్పోయారని, ముగ్గురు బీజాపూర్ డీఆర్జీకి చెందినవారని అధికారులు తెలిపారు. సోమ్‌దేవ్ యాదవ్ గాయపడగా.. ప్రథమ చికిత్స అనంతరం ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బీజాపూర్ ఎస్పీ జితేంద్ర యాదవ్ మాట్లాడుతూ సంఘటనా స్థలాన్ని చుట్టుముట్టామని.. ఆపరేషన్ కొనసాగుతుందన్నారు. మరిన్ని బలగాలను సైతం మోహరించామన్నారు. సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతుందని.. ఇప్పటికీ క్షేత్రస్థాయిలో బలగాలు కూంబింగ్ చేపట్టినట్లుగా వివరించారు. ఆపరేషన్ పూర్తయ్యాక వివరాలు విడుదల చేయనున్నట్లు ఐజీ తెలిపారు.

## సర్పంచి బరిలో 103 వార్డులకు 473

### - ఎంపీడీవో కుమార్



**టి మీడియా ,డిసెంబర్ 3, నెల్లికుదురు:**మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం లో బుధవారం విత్ డ్రా ల అనంతరం 31 గ్రామపంచాయతీల కు గాను ఒక జిపి సర్పంచి ఏకగ్రీవం కాగా 30 జిపి లకు 103 మంది సర్పంచికి,473 మంది వార్డు సభ్యులకు పోటీలో నిలిచినట్లు ఎంపీడీవో సింగారపు కుమార్ తెలిపారు.టోటల్ గా బరిలో ఉన్నవారి సంఖ్య గ్రామాల వారిగా ఇలా ఉన్నాయి. ఎర్రబెల్లి గూడెం సర్పంచ్3,వార్డు సభ్యులు21, కాచికల్ 1-22, బడి తండ 2-7, మేచరాజుపల్లి3-24, పెద్ద తండ 2-6,సౌల్ల తండ2-4,నెల్లికుదురు4-26బ్రాహ్మణ కొత్తపల్లి3- 20,రామన్నగూడెం2-20, నైనాల3-24, జామ తండ3-4, రత్తిరాం తండ3-6,నల్లగుట్ట తండ5-8,హనుమాన్ నగర్ తండ4-17, రాజుల కొత్తపల్లి2-18, సీతారామపురం3-16,పార్వతమ్మ గూడెం సర్పంచి ఏకగ్రీవం-2,రావిరాల5-15,దుర్గాభవాని తండ6-16, వస్రాం తండ3-6,మునిగల వీడు9-31, శ్రీరామగిరి4-26,మదనతుర్తి3-20,నరసింహుల గూడెం3-2,కాస్య తండ4-8,బంజర2-18,హేమ్లతండ లోపలి పడతారు 2-4,వావిలాల4-17,ఆలేరు3-20, బోటి మీది తండ3-17,రాజ్య తండ3-10 బరిలో ఉన్నట్లు ఎంపీడీవో ప్రకటించారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### - ఎస్సై ఉదయ్ కుమార్



**టీ మీడియా,డిశంబర్3, ?వెల్గటూర్:**జగిత్యాల ?జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు,వెల్గటూర్ ఎస్సై ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.?ఈ సందర్భంగా ఎస్సై ఉదయ్ కుమార్ మాట్లాడుతూ.. నేటి ఆధునిక కాలంలో సైబర్ నేరస్తులు కొత్త కొత్త మార్గాల్లో మోసాలకు పాల్పడుతున్నారని,వీటి పట్ల విద్యార్థులు,ప్రజలు ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలని సూచించారు.అపరిచిత వ్యక్తులతో ఫోన్‌లో మాట్లాడటం, తెలియని వారికి (ఓటీపీ)వ్యక్తిగతసమాచారాన్ని అందించడం అత్యంత ప్రమాదకరమనిహెచ్చరించారు. అపరిచితులు ఫోన్లు చేసి పెట్టుబడులు పెట్టమని నమ్మకం కలిగించి,మొదట కొంత లాభాలు చూపించి, ఆ తర్వాత పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టమని ఒత్తిడి చేసే మోసాలపట్లఅప్రమత్తంగా ఉండాలని సూచించారు.లోన్ యాప్‌లు, డిజిటల్ అరెస్ట్' పేరుతో బెదిరింపులు,లాటరీ మోసాలు వంటి వాటి గురించి విద్యార్థులకు వివరించారు.

ఫోన్లకు వచ్చే అనవసరమైన, అనుమానాస్పద లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయవద్దని,తెలియని వారికి డబ్బులు పంపవద్దని స్పష్టం చేశారు. అంతేకాకుండా, విద్యార్థులు గంజాయి,ఇతర మాదకద్రవ్యాలకు బానిస కాకుండా క్రమశిక్షణతో బంగారుభవిష్యత్తునునిర్మించుకోవాలని హితవు పలికారు.?సైబర్ మోసానికిఎవరైె నాగురైనట్లయితే, ఆలస్యం చేయకుండా వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు డయల్ చేసి ఫిర్యాదు చేయాలని ఎస్సై ఉదయ్ కుమార్ సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# స్వేచ్ఛాయుత ఎన్నికలే లక్ష్యం

### పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**టీ మీడియా, డిసెంబర్ 3,ఖమ్మం రూరల్ :** ఖమ్మం జిల్లాలో స్వేచ్ఛాయుత వాతావరణంతో కూడిన నిష్పక్షపాత ఎన్నికలు జరిగేలా సమన్వయంతో పని చేయాలని పోలీస్ అధికారులు, సిబ్బందికి పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల బందోబస్తు నిర్వహించే పోలీస్ సిబ్బందికి ఎన్నికల విధులు, విధివిధానాలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి, శాంతిభద్రతల పరిరక్షణ తదితర అంశాలపై ఖమ్మం రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో కిసాన్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో సీపీ పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సంఘం నియంత్రణలో క్రమశిక్షణకు లోబడి పని చేయాలన్నారు. ఎన్నికల నియమావళిపై సమగ్ర అవగాహన ఏర్పర్చుకుని, ఎటువంటి పొరపాట్లు జరుగకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు ప్రవర్తన నియమావళి అమల్లో ఉంటుందని చెప్పారు. అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని, శాంతి భద్రతల విషయంలో కఠినంగా ఉండాలని సూచించారు.ఎన్నికల్లో డబ్బు, మద్యం ప్రభావాన్ని నిలువరించేందుకు ఎన్నికల సంఘం కఠిన చర్యలు తీసుకుంటోందన్నారు. స్టాటిక్ సర్వేలెన్స్ టీమ్స్, ఫ్లైయింగ్ స్క్వాడ్ టీమ్స్, సరిహద్దు చెక్ పోస్టులు, రూట్ మొబైల్ పార్టీలు, ఎన్నికల ముందు, పోలింగ్ రోజు, ఓట్ల లెక్కింపు సందర్భంగా నిర్వహించే విధుల్లో పూర్తి అవగాహనతో ఉండాలన్నారు. అదే విధంగా ఎన్నికల సభలు, సమావేశాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో ఘర్షణ వాతావరణం లేకుండా పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరంగా చేయాలని, బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయాలను నియంత్రించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా %ఊ% ఆర్డర్ ప్రసాద్ రావు, ఏసీపీ తిరుపతి రెడ్డి, సీఐలు రాజు, మురళి, సంజీవ్, తిరుపతి, రూరల్ డివిజన్ ఎస్ఐలు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రికి వర్తక సంఘం పాలాభిషేకం

**టీ మీడియా, నవంబర్ 3, ఆత్మకూరు:**వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణంలో ఆత్మకూర్, గద్వాల మధ్య హై లెవెల్ బ్రిడ్జ్ శంకుస్థాపన చేసిన సందర్భంగా ఆత్మకూరు మండలం గాంధీ చౌరస్తాలో వర్తక సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి , మంత్రి వాకిటి శ్రీహరి కి పాలభిషేకం చేసిన వ్యాపారవేత్తలు యాదగిరి శెట్టి, వెంకట సాయి రాఘవ, షాకీర్, కిషోర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పరమేష్ పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థుల జాబితా విడుదల.

**టీ మీడియా, డిసెంబర్3,మేడ్చల్:**సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం పరిధిలోని ఎనిమిది గ్రామపంచాయతీలకు సంబంధించిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థుల జాబితాను అధికారికంగా విడుదల చేశారు. బుధవారం నాడు సాయంత్రం సిజిఆర్ ట్రస్ట్ కార్యాలయంలో రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మరియు మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి సంయుక్తంగా అభ్యర్థుల పేర్లను ప్రకటించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ బలపరిచినసర్పంచ్ అభ్యర్థులు.వీరారెడ్డిపల్లి బుద్దులదుర్గనర్సింగరావు,రాంరెడ్డిబావిపట్నంపద్మారెడ్డి,కానుకుంటపూడూరి యాదగిరియాదవ్,అనంతారంకొమ్ముశ్రీను,నాగిరెడ్డిగూడెంగడ్డంలావణ్యగోవర్ధన్రెడ్డి,కొత్తపల్లిసూరారంమంజులసత్తయ్య,నల్లవల్లిరాజబోయినఅనితశ్రీనివాస్,మంబాపూర్ %-% తలారి దయానంద్.ఈ అభ్యర్థులు తమ తమ గ్రామాలలో అభివృద్ధి, ప్రజాసేవల దిశగా కృషి చేస్తారని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సమావేశంలో శ్రీనివాస్ రెడ్డి,వేణు, గణేష్అప్ప, జిన్నారం మండల పార్టీ అధ్యక్షులు రాజేష్, రామకృష్ణ పాల్గొన్నారు.



## భవిత సెంటర్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్.

**టీ మీడియా, డిసెంబర్ 3, పెద్దపల్లి:**బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల ఆవరణలో నిర్మించిన నూతన భవిత కేంద్రాన్ని జిల్లాకలెక్టర్ కోయ శ్రీ హర్షప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ భవిత సెంటర్ లో రిజిస్టరైన విద్యార్థులు తప్పనిసరిగా సోమవారం నుంచి శుక్రవారం వరకు భవిత సెంటర్ కు రావాలని, వారం రోజులలో రెండు సార్లు విద్యార్థులకు ఫిజియోథెరపీ చేయడం జరుగుతుందని, భవిత సెంటర్ లో దివ్యాంగ విద్యార్థుల సంఖ్య పెంచాలని కలెక్టర్ సూచించారు.భవిత సెంటర్ లో చదివే దివ్యాంగ విద్యార్థులకు ప్రతి సంవత్సరం ప్రభుత్వం 5 వేల రూపాయల స్కాలర్ షిప్ అందించడం జరుగుతుందని, దీనిని ప్రతి ఒక్క దివ్యాంగ విద్యార్థులకు అందేలా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ , జిల్లా విద్యాశాఖ అధికారి శారద, ఎం.ఈ.ఓ సురేందర్ కుమార్ , ఎస్.ఓ కవిత, ఐ.ఆర్.పి లు సంధ్యా రాణి, రజిని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## మోడల్ స్కూల్ సందర్శించిన ప్యానల్ టీం

**టీ మీడియా, డిసెంబర్ 3 సుల్తానాబాద్ :** ద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి మోడల్ స్కూల్ ను గంగాధర మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ పద్మ అధ్యక్షతన వారి బృందం మోడల్ స్కూల్ ను సందర్శించారు. అందులో భాగంగా ఉదయం ఉపాధ్యాయుల బోధన మరియు వారి యొక్క లెసన్ ప్లాన్స్, బేస్ లైన్ టెస్ట్,%యూ%1పరీక్ష పేపర్స్ ను చూసిన అనంతరం,మధ్యాహ్నం సమయంలో ఫిజిక్స్ ల్యాబ్, బయాలజీ ల్యాబ్,,కెమిస్ట్రీ ల్యాబ్స్ ను లైబ్రరీ మరియు బ్యూటీ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్ లను మధ్యాహ్న భోజన విధానం తీరు పరిశీలించారు.మోడల్ స్కూల్లో పరిశుభ్రతను మరియు విద్యార్థుల క్రమశిక్షణ ను చూసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ గోల్డీ బాల్బీర్ కౌర్ మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ప్రతి విద్యార్థి సైబర్ సారధి కావాలి

### -ఎస్ఐ రమేష్,అనూష

**టీ మీడియా,డిసెంబర్ 3,రామగుండం క్రైమ్:**ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ రాష్ట్రవ్యాప్త సైబర్ భద్రత ప్రచారంలో భాగంగా సైబర్ సారధి థీమ్ పై పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు బుధవారం నిర్వహించారు.గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ రమేష్,ఎస్ఐ అనూష వికాస్ జూనియర్ కళాశాల,బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఇండో అమెరికన్ స్కూల్‌లలో విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీపై ముఖ్య సూచనలు అందించారు.ఎస్ఐ లు రమేష్, అనూష మాట్లాడుతూ ఆన్‌లైన్ మోసాలు జరిగిన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని, మొదటి ఒక గంట గోల్డెన్ అవర్‌లో ఇచ్చిన కంప్లైంట్ వల్ల డబ్బు రికవరీ అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. అదేవిధంగా సైబర్ క్రైమ్ డాట్ జీఓవి డాట్ ఇన్ వెబ్‌సైట్‌లో కూడా వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు.సోషల్ మీడియా భద్రత, డేటా ప్రైవసీ,బలమైన పాస్‌వర్డ్లు,2 ఫ్యాక్టర్ ఆథెంటికేషన్,అనుమానాస్పద లింకులు,ఓటీపీలు,స్క్రీన్ షేరింగ్ యాప్స్‌ను దూరంగా ఉంచడం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ప్రతి విద్యార్థి ఒక సైబర్ సారధిగా మారి కుటుంబం%-%స్నేహితులకు సైబర్ భద్రతపై చైతన్యం తీసుకురావాలి అని ఎస్ఐలు అన్నారు.కార్యక్రమంలో సిబ్బంది,బ్లూ క్లోట్స్ టీమ్స్, స్కూల్,కళాశాల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.



## ఘోర రోడ్డు ప్రమాదం

### -ముగ్గురు మృతి

**టి మీడియా,డిసెంబర్ 3,సత్తుపల్లి:**
ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండల పరిధిలోని కిష్టారం వద్ద గురువారం అర్ధరాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం గ్రామాలను శోకసంద్రంలో ముంచేసింది. వియ్యం బంజర వైపు నుండి సత్తుపల్లి దిశగా అతివేగంగా వస్తున్న కారు కిష్టారం వద్ద జాతీయ రహదారి మధ్యలో ఉన్న డివైడర్‌ను ఢీకొట్టడంతో ఒక్కసారిగా బోల్తాపడింది. ఢీకొన్న తీవ్రతకు కారు నుజ్జునుజ్జైపోగా, కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు యువకులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.

మృతులుగా గుర్తించిన వారు

సిద్దేశీ జాయ్ (18), తండ్రి శ్రీనివాసరావు, ఇంటర్ సెకండియర్ విద్యార్థి, కొమ్మేపల్లి కాలనీ

మర్సకట్ల శశి (12), రాజబాబు, 6వ తరగతి విద్యార్థి, కొమ్మేపల్లి కాలనీ

షాధిక్, చంద్రుగొండ

**గాయపడిన వారు**

తలారి అజయ్, అన్నపురెడ్డిపల్లి,ఇమ్రాన్, చంద్రుగొండ

స్థానికుల సమాచారం మేరకు యువకులు సత్తుపల్లి నుండి బయలుదేరి వెళ్లి, తిరిగి సత్తుపల్లికి వస్తుండగా ఈ దుర్ఘటన జరిగినట్లు తెలుస్తోంది. అయితే, వీరు ఎక్కడికి వెళ్లారు? ఏ కారణంతో అక్కడికి వెళ్లారు అనే అంశాలు ఇంకా స్పష్టతకు రాలేదు.

ప్రమాద సమాచారంతో వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కారు పరిస్థితిని, ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. అతివేగమే ప్రమాదానికి ప్రధాన కారణమై ఉండొచ్చని ప్రాథమికంగా భావిస్తున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి.

ఈ ఘటనతో కొమ్మేపల్లి, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి ప్రాంతాల్లో తీవ్ర విషాదం నెలకొంది. కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

## చొప్పకట్లపాలెం పాఠశాలను తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్

**టీ మీడియా, డిసెంబర్ 3 బోనకల్**

మండల పరిధిలోని చొప్పకట్లపాలెం ప్రాథమిక పాఠశాలను మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ కడారు విజయభాస్కర్‌రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు విద్యార్థుల హాజరును పరిశీలించారు. కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశాల మేరకు ఎర్లీ చైల్డ్ రీడ్స్ ప్రోగ్రామ్‌ను కూడా పరిశీలించారు. ఇక్కడ 80 శాతం నుంచి 90 శాతం వరకు పిల్లలు చదువుకుంటున్నట్లు పాఠశాల ఉపాధ్యాయులు స్పెషల్ ఆఫీసర్‌కు నివేదించారు. విద్యార్థులకు పాఠశాలలో అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా స్పెషల్ ఆఫీసర్ పరిశీలించారు. పాఠశాలలో ఉన్న 40 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని పరిశుభ్రంగా, నాణ్యతతో అందిస్తున్నట్లు తనిఖీ అధికారులు గమనించారు. తరగతి గదులకు వెళ్లి విద్యార్థుల ప్రతిభను పరిశీలించారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా బోనకల్ మండలంలోని దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతి ప్రదానం చేశారు.



## సింగరేణి మండలంలో 45 నామినేషన్లు



**టీ మీడియా,డిసెంబర్ 03, సింగరేణి (కారేపల్లి):** సింగరేణి మండలలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి 45 నామినేషన్లు దాఖలైనట్లు సింగరేణి ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. సర్పంచ్ స్థానానికి 11 నామినేషన్లు, వార్డు లకు 34 నామినేషన్లు వచ్చినట్లు ఎంపీడీవో తెలిపారు.



## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన సీఈవో

**టీ మీడియా, డిసెంబర్ 03, సింగరేణి (కారేపల్లి):** గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి మూడో విడత పోలింగ్ జరుగుతున్న సింగరేణి మండలంలో బుధవారం నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైంది. మండలంలోని నామినేషన్ కేంద్రాలను జిల్లా పరిషత్ సీఈఓ దీక్షారైన సందర్శించి, నామినేషన్ ప్రక్రియను పరిశీలించారు. భాగ్యనగర్ తండా, సీతారాంపురం ,కోమట్ల గూడెం నామినేషన్ కేంద్రాలను సీఈవో తనిఖీ చేసి ఎన్నికల రిటర్నింగ్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో మాట్లాడారు. నామినేషన్ల స్వీకరణ పై అధికారులకు సూచనలు ఇచ్చారు. సీఈఓ వెంట ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్, కారేపల్లి ఎస్ఐలు బైరు గోపి , సాయిన్నీ నవిత లు ఉన్నారు.




## స్కూల్ బస్సులో మంటలు

### -విద్యార్థులకు తప్పిన ప్రమాదం

### యాజమాన్యం క్షమాపణలు

**టీ మీడియా,డిసెంబర్ 3,మధిర :**ఆత్కూరు సమీపంలో మధిర జి.వి అకాడమీ కి సంబంధించిన స్కూల్ బస్సు నందు మంటలు.ఫైర్ స్టేషన్కు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి ఫైరింజన్ ద్వారా చేరుకున్న సిబ్బంది మంటలను ఆర్పరు .

**యాజమాన్యం క్షమాపణలు**

ప్రియమైన తల్లిదండ్రులకు,మధిర బ్రాంచ్ బ్రహ్మణపల్లి రూట్ బస్సులో కాయిల్స్ దగ్గర తలెత్తిన సాంకేతిక సమస్య కారణంగా స్వల్పంగా పొగలు గుర్తించబడింది. డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించి బస్సును వెంటనే ఆపి, ప్రతి విద్యార్థిని పూర్తిగా సురక్షితంగా దింపాడు. 10%-%15 నిమిషాలలోనే ప్రత్యామ్నాయ బస్సును అందుబాటులోకి తీసుకువచ్చి వారిని ఇంటికి పంపే ఏర్పాట్లు చేశాము. ఈ అనుకోని ఘటన వల్ల మీకు, మీ చిన్నారులకు కలిగిన అసౌకర్యానికి మా హృదయపూర్వక క్షమాపణలు.


**విద్యార్థుల భద్రత మా ప్రాధాన్యత, మా బాధ్యత**

ఈ ఘటనను అత్యంత తీవ్రంగా పరిగణిస్తున్నాము. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు మరల చోటుచేసుకోకూడదనే దృష్ట్యా బస్సులపై అదనపు సాంకేతిక తనిఖీలు , పూర్తిస్థాయి భద్రతా ప్రమాణాలను మరింత కట్టుదిట్టం చేస్తున్నాము.అనుకోకుండా జరిగిన ఈ పరిస్థితిని అర్థం చేసుకొని మాకు అందించిన సహకారానికి ప్రతి తల్లిదండ్రికి మా హృదయపూర్వక ధన్యవాదాలు



## రైల్వే స్టేషన్‌లో నాటు బాంబుల కలకలం

### కొరికిన కుక్క మృతి



**టీ మీడియా,డిసెంబర్ 3,భద్రాద్రి కొత్తగూడెం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం రైల్వే స్టేషన్‌లో నాటు బాంబులు కలకలం రేపాయి. ఓ బాంబును కొరికిన వీధి కుక్క పేలుడు ధాటికి మృతి చెందింది. విషయం తెలిసిన రైల్వే పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాంబులు అక్కడకి ఎలా వచ్చాయో విచారణ చేయగా పక్కనే ఉన్న చెత్త కుప్పలో నాటు బాంబులు ఉన్నట్లు గుర్తించారు. రైల్వే స్టేషన్‌లో అనుమానాస్పదంగా పడి ఉన్న సంచులను రైల్వే పారిశుధ్య సిబ్బంది చెత్తకుప్పలో పడేశారు. మూడు సంచుల్లో ఐదు బాంబులు ఉండగా, ఒక బాంబు కొరికిన కుక్క మృతి చెందింది. మరో నాలుగు బాంబులను స్వాధీనం చేసుకున్నారు. కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్ సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు తెలుసుకున్నారు. ఉదయం వెళ్లే రైలులో నాటు బాంబులను తరలించేందుకు ఎవరో ప్రయత్నించి ఉంటారని పోలీసుల అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# ఇంట్లో అద్దెకుండే వారికి కొత్త రూల్స్




**-రెంట్ రూల్స్ 2025ను తీసుకొచ్చిన కేంద్రం**

**టి మీడియా,డిసెంబర్ 3, ఢిల్లీ బ్యూరో:** చదువు, ఉద్యోగం, వ్యాపారం కారణాలు ఏవైనా గడిచిన పాతికేళ్లలో నగరాలు, పట్టణాల బాట పట్టే వారి సంఖ్య పెరుగుతూ వస్తోంది. అనేక అవసరాలు, అధునాతన సౌకర్యాల నిమిత్తం చాలామంది నగరాల్లో ఉండేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ క్రమంలో దేశంలోని ప్రముఖ పట్టణాల్లో ఇంటి అద్దెలు విపరీతంగా పెరిగిపోయాయి. హైదరాబాద్, బెంగళూరు, ఢిల్లీ, ముంబయి వంటి మెట్రో నగరాల్లో ఇంటి రెంట్లు ఆకాశం తాకుతున్నాయి. జీతంలో ఇంటి అద్దెలకే ఎక్కువ మొత్తంలో ఖర్చు చేయాల్సిన పరిస్థితి కొన్ని నగరాల్లో ఉండేవారిది. వీటికి తోడు కొందరి ఇంటి యజమానుల వ్యవహారశైలి మరీ దారుణంగా ఉంటోంది. ఇష్టారీతిన రెంట్లు పెంచడం, చెప్పాపెట్టకుండా ఖాళీ చేయమనడం వంటివి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కేంద్రం ప్రభుత్వం కొత్త రెంట్ రూల్స్-2025 తీసుకొచ్చింది. మరి, ఆ కొత్త రూల్స్ ఏంటి? పాటించకుంటే ఎలాంటి చర్యలుంటాయి? అద్దె విషయంలో యజమానులు ఎలా వ్యవహరించాలి? అద్దె ఇళ్లలో ఉండేవారికి కలిగే ఉపశమనం ఏంటనే విషయాలు ఈ కథనంలో చూద్దాం.

**ఆ తర్వాతే రెంటు పెంచాలి**

ఇంతకీ కొత్త రెంట్ రూల్స్ 2025లో ఉన్న అంశాలేంటని ఒకసారి పరిశీలిస్తే ఇప్పటి నుంచి అద్దె అగ్రిమెంట్ పూర్తిగా ఆన్‌లైన్‌లో డిజిటల్ స్టాంప్ కలిగి ఉండాలని కేంద్రం పేర్కొంది. అదికూడా 60 రోజుల్లోపు పూర్తి చేయాలి. గతంలో చాలాచోట్ల స్టాంపు పేపర్ ఒప్పందాలు, మౌఖిక ఒప్పందాలు కూడా చెల్లుబాటు అయ్యేవి. దీని కారణంగా అద్దె వివాదాలు లీగల్‌గా నిరూపించడానికి చాలా కష్టమయ్యేది. ఇకపై ఎలాంటి పేపర్ కాంట్రాక్ట్ ఉండదు. ఇంట్లో అద్దెకి దిగిన తర్వాత 12 నెలలు దాటిన తర్వాతే రెంటు పెంచాలి. ఆ విషయం అద్దెదారులకు 90 రోజులు అంటే 3 నెలలు ముందుగానే చెప్పాలి. కొత్త నియమాల ప్రకారం, ఇంటి యజమానులు ఇకపై అధిక భద్రతా డిపాజిట్లు అడగలేరు. నివాస గృహాల కోసం గరిష్టంగా 2 నెలల అద్దెనే డిపాజిట్‌గా తీసుకోవాలి. వాణిజ్య ఆస్తుల కోసం 6 నెలలు పరిమితి పెట్టారు. మెట్రో నగరాల్లో 3 నుంచి 6 నెలల అద్దెను డిపాజిట్‌గా అడగడం చాలా సాధారణం. ఇది అద్దెదారులపై భారీ భారం అయ్యేది. కొత్త నియమాలు ఆ భారం తగ్గించడమే లక్ష్యంగా పెట్టుకున్నాయి.

**పోలీస్ వెరిఫికేషన్ తప్పనిసరి**

అద్దెకు ఉంటున్న ఇంట్లో ఏవైనా ప్రధాన మరమ్మతులు చేయాలని అద్దెదారులు ఫిర్యాదు చేస్తే ఇంటి యజమానులు వాటిని 30 రోజుల్లోగా పూర్తి చేయాలని కేంద్రం తెలిపింది. లేదంటే ఆ పని పూర్తి చేసి రెంటులో తగ్గించుకోవచ్చని వివరించింది. కొత్త రూల్స్ ప్రకారం ఇంటిని ఉన్న ఫలంగా ఖాళీ చేయించడం జరగదు. రెంట్ ట్రైబ్యునల్ నుంచి లీగల్ ఆర్డర్ కచ్చితంగా తీసుకోవాలి. బలవంతంగా అద్దెదారులను ఖాళీ చేయమనడం, నీళ్లు, విద్యుత్తు కట్ చేయడం, బెదిరించడం వంటివి చేయకూడదు కేంద్రం పేర్కొంది. ఐతే, అద్దెకు ఉండే వారు ఇంట్లోకి వచ్చే ముందే పోలీస్ వెరిఫికేషన్ తప్పనిసరిగా చేయించాలి. సమస్యలు, ఖాళీ చేయించే వివాదాలు ఉంటే ట్రైబ్యునల్ 60 రోజుల్లోగా పరిష్కరించాలని సూచించింది. వీటితో పాటు ఇళ్ల అద్దె విషయంలో అనేక పరిమితులు విధించింది. దీనివల్ల పట్టణాలు, నగరాల్లో అద్దెకు ఉండేవారికి కొంత మేలు జరిగే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అలాగే, ఇంటి యజమానులకు సైతం సెక్యూరిటీ విషయంలో ఇబ్బందులు రాకపోవచ్చని చెబుతున్నారు. ఐతే, కేంద్రం తీసుకొచ్చిన కొత్త రూల్స్ బాగానే ఉన్నాయి. కానీ, వాటి అమలు పర్యావేక్షణ జరిగినప్పుడే అద్దెదారులకి ఆర్థిక ఉపశమనం కలుగుంతుందనేది అందరికీ తెలిసిన వాస్తవం.

**రూల్స్ ఎంతవరకు అమలు అవుతాయి**

గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ 2021లో దేశవ్యాప్తంగా ఉన్న అద్దె ఒప్పందాలను ప్రామాణీకరించడానికి మోడల్ టెనెన్సీ చట్టం ఎంటీఏను తీసుకొచ్చింది. ఇప్పటి వరకు, ఉత్తరప్రదేశ్, తమిళనాడు సహా 14 రాష్ట్రాలు దీనిని ఆమోదించాయి. అందులో అడ్వాన్స్ రెంట్, ఆకస్మిక తొలగింపు వంటి అంశాలు ఉన్నాయి. కానీ, అవి ఎంత వరకు అమల్లో ఉన్నాయనేది కచ్చితంగా చెప్పలేము. వాస్తవానికి అలాంటి రూల్స్ ఉన్నాయని కూడా వందలో 80 మందికి తెలిసే ఉండదు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం తీసుకొచ్చిన రూల్స్ ఎంతవరకు అమలు అవుతాయనేది ప్రశ్నార్థమే. అందుకు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంపై దృష్టి సారించాలి. అద్దె ఇళ్లలో ఉండేవారికి అవగాహన కల్పించాలి. ఇళ్ల యజమానులతో వివిధ రూపాల్లో చర్చలు జరపాలి. అప్పుడు కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన రెంట్ రూల్స్-2025 అమలుకు నోచుకుంటుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# గ్రామ పంచాయతీ పోరుకు నామినేషన్ల

- సర్పంచులకు 11, వార్డులకు 24 నామినేషన్ల దాఖలు
- నామినేషన్ క్లస్టర్లను పరిశీలించిన సబ్ కలెక్టర్, డీపీఓ



**నవతెలంగాణ-సత్తుపల్లి**

మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు బుధవారం నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం ప్రారంభమైంది. సత్తుపల్లి మండలంలో 21 గ్రామపంచాయతీలు గాను మొదటిరోజు సర్పంచి పదవులకు 11 నామినేషన్లు దాఖలు కాగా 208 వార్డులకుగాను 24 నామినేషన్లు దాఖలయ్యాయి. దాఖలైన నామినేషన్లలో బుగ్గపాడు నుంచి సర్పంచికి 1, వార్డులకు 8, చెరుకుపల్లి సర్పంచికి 4, కాకర్లపల్లి సర్పంచికి 3, వార్డులకు 4, కిష్టారం సర్పంచికి 3, వార్డులకు 2, కొత్తూరు సర్పంచికి 1, నారాయణపురం వార్డులకు 2, రేగళ్లపాడు వార్డులకు 2, సదాశివుని పాలెం సర్పంచి 1, తాళ్లమడ సర్పంచ్ 1, యాతాలకుంట సర్పంచి 1, వార్డులకు 1 చొప్పున నామినేషన్లు దాఖలయ్యాయి. మండలంలో ప్రారంభమైన గ్రామ పంచాయతీ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డీపీఓ డీఎల్పీఓ, ఎన్నికల అధికారులు పరిశీలించారు.

# కార్మికులు, కర్షకులు ఐక్యంగా పోరాటాలు చేయాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు ఎం.సుబ్బారావు



**టి మీడియా,డిసెంబర్ 3, ఖమ్మం**

నూతన విధానాల పేరుతో ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా తీసుకు వస్తున్న చట్టాలకు వ్యతిరేకంగా కార్మికులు, కర్షకులు ఐక్యంగా పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు ఎం.సుబ్బారావు అన్నారు. బుధవారం ఖమ్మం బోడెపుడి విజ్ఞాన కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ లేబర్ కోడ్‌ల పేరుతో ఉద్యోగుల నియామకం, ఉద్యోగ భద్రత, పని గంటల అమలు, వేతనాల నిర్ణయం, కార్పొరేట్ సంస్థలకు అప్పగించి చివరకు సమ్మె చేసే హక్కును కూడా హరించి వేస్తున్నాయన్నారు. రైతు నల్ల చట్టాలను పరోక్షంగా అమలు చేస్తున్న ప్రభుత్వం రైతులకు విత్తనాలు అందించడం, క్రిమిసంహారక మందులు తయారు చేసి ఇవ్వడం, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేయాల్సింది పోయి వ్యాపారుల దయాదాక్షిణ్యాలపై వదిలేసిందన్నారు. ప్రస్తుత తరుణంలో తమ సమస్యల పరిష్కారానికి ఉద్యోగులు, కార్మికులు, రైతులు ఐక్య ఉద్యమాలు నిర్వహించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. సమావేశంలో బివికె మేనేజర్ వై.శ్రీనివాసరావు, కార్యదర్శి ఎస్కే ఆఫ్జల్ మియా, టి.వెంకట్రావు, జి.రామారావు, ఎస్.నాగేశ్వరరావు, వి.వీరభద్రం, టి.శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సమరంలో సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించాలి

**జనరల్ బాడీ సమావేశంలో జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**



**టి మీడియా,డిసెంబర్ 3, చింతకాని**

మండల పరిధిలో 11న జరగబోయే మొదటి విడత స్థానిక సమరంలో సీపీఐ(ఎం) అభ్యర్థులను అన్ని గ్రామాలలో అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం కొదుమూరు గ్రామంలో ఏర్పాటు చేసిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందాలంటే నిరుపేదల పట్ల పోరాటాలు నిర్వహించేది, వాళ్లకు సంక్షేమ ఫలాలు అందించేది పోరాటాల వల్ల అవుతాయి, తప్ప అడగంది అమ్మ అయినా అన్నం పెట్టదంటారు అలాగే పోరాటాల నిర్వహిస్తేనే ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తేనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని అది ఒక సిపిఎంకి మాత్రమే సాధ్యమని ఆయన అన్నారు. ప్రతి పేదోడికి గూడు గుడ్డ తిండి ఉంటే చాలు అనుకునే దుర్మార్గమైన జీవితాలు జీవించేవారు చాలామంది ఉన్నారని అలాంటి వారికి న్యాయం జరగాలంటే సిపిఎం పార్టీ నిర్వహించే పోరాటాలు ఫలితమే వారికి న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు. అందుకే రాబోయే స్థానిక సంస్థల సమరంలో ప్రతి గ్రామంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు, శాఖ కార్యదర్శులు పట్టుదలతో పార్టీ బలపరిచిన అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించేందుకు కృషి చేయాలని అన్నారు. వివిధ గ్రామాలలో వేరే పార్టీలతో పొత్తులు ఉండి మన పార్టీ అభ్యర్థులుగా బరిలో ఉన్నచోట కూడా శక్తి వంచన లేకుండా పనిచేసే ఆదిత్యంలో వచ్చేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రాచబంటి రాము, నక్కన బోయిన శాంతారావు, సర్పంచిగా అభ్యర్థిగా ఉన్న భయ్యా నాగరాణి, తిగుళ్ల నాగులు, బందెల కళ్యాణ్, నక్కన బోయిన వీరబాబు, మాదినేని రవి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఎంఎల్ఎస్ పాయింట్లలో దందా

**-బస్తాకు కిలో పైనే తరుగు**

**-ఆరు లక్షల కిలోల బియ్యం తరుగు**

**టీ మీడియా, డిసెంబర్ 3, మంచిర్యాల బ్యూరో :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఉచితంగా రేషన్ బియ్యాన్ని అందజేస్తుంది. రేషన్ (ఎఫ్ఎస్సీ) కార్డులోని ఒక్కో యూనిట్‌కు ఆరు కిలోల చొప్పున, అంత్యోధయ (ఏఎఫ్ఎస్సీ) కార్డు కింద ఎన్ని యూనిట్లు ఉన్న 35 కిలోలు, అన్నపూర్ణ (ఏపీ) కార్డు కింద ఎన్ని యూని ట్లు ఉన్న కార్డుకు పది కిలోల చొప్పున ఉచిత రేషన్ బియ్యం సరఫరా చేస్తున్నారు. ఇంత వరకు బాగానే ఉన్నా రేషన్ దుకాణాలకు వచ్చే బియ్యం బస్తాలు 50 కిలోల లోపు వస్తుండటంతో నెల నెలా పెద్ద మొత్తంలో రేష న్ కోల్పోతున్నామని రేషన్ డీలర్లు వాపోతు న్నారు. జిల్లాలోని 423 రేషన్ దుకాణాలకు అధికారికంగా (పేపర్ లెక్కల్లో) రావాల్సిన కోటా బియ్యం వస్తుండగా భౌతికంగా తక్కువ వస్తుండటంతో లోటు ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఎన్ని సార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోవడంతో నష్టపోతున్నామని ఆందోళన చెందుతున్నారు. రేషన్ కార్డుదారులకు ఒక్కో యూనిట్‌కు ఆరు కిలోల చొప్పున ప్రభుత్వం ఉచితంగా బియ్యాన్ని అందజేస్తుంది.జనవరి నెలలో 2,19,152 కార్డుదారులకు 3651.994 మెట్రిక్ టన్నులు, ఫిబ్రవరి నెలలో 2,19,426 కార్డుదా రులకు 3632.019 మెట్రి క్ టన్నులు, మార్చి నెలలో 2,19,392 కార్డుదారులకు 3619.626 మెట్రిక్ టన్నులు, ఏప్రిల్ నెలలో 2,19,106 కార్డుదారులకు 3777.158 మెట్రిక్ టన్నులు, మే నెలలో 2,20,055 కార్డుదారులకు 3862.099 మెట్రిక్ టన్నులు, జూన్ నెలలో జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించి 2,23,844 కార్డుదారులకు ఒకే సారి 6,381. 712 మెట్రిక్ టన్నులు, సెప్టెంబర్ నెలలో 2,48,387 కార్డుదారులకు 1943.697 మెట్రి క్ టన్నులు, అక్టోబర్ నెలలో 2,51,392 కార్డుదారులకు 1946.558 మెట్రిక్ టన్నులు, నవంబర్ నెలలో 2,52,386 కార్డుదారులకు 1949.722 మెట్రిక్ టన్నులు ఇలా ఈ ఏడాది 11 నెలల్లో 30,764.585 మెట్రిక్ టన్నుల బియ్యం రేషన్ కార్డు లబ్ధిదారులకు అంద జేశారు. **డిసెంబర్ నెల మూమెంట్ ప్రస్తుతం నడుస్తోంది.**



**ఆరు లక్షల బియ్యం తరుగు..?**

ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి రేషన్ దుకాణాలకు వెళుతున్న బియ్యం బస్తా తూకం తక్కువగా వస్తోంది. ఒక బస్తా 50 కిలోలు, సంచి బరువు సుమారు 600 గ్రాములతో కలిపి 50.600 కిలోలు ఉండాలి. కానీ రేషన్ దుకాణాలకు వెళుతున్న బస్తాల్లో కొన్ని 47.300 కిలోలు, కొన్ని 48.180 కిలోలు, మరికొన్ని కొన్ని 49.500 కిలోలు, ఇలా ప్రతీ బస్తా 50 కిలోలకు తక్కువగానే వస్తున్నాయి. ఈ లెక్కన ప్రతీ బస్తా సుమారు కిలో తక్కువగానే తూకం వస్తుంది.ఎంఎల్ఎస్ పాయింట్‌ల నుంచి రేషన్ షాపు దుకాణా దారుడు తన షాపునకు వచ్చే బియ్యానికి ఒక చోట తంబ్ వేసి వెళుతుండగా, తూకం వేసిన బియ్యం బస్తాలు కాకుండా గోదాముల్లోని బియ్యం సంచులను లారీల్లో లోడ్ చేసి పంపి స్తున్నారు. ఆ బస్తాల్లో కనీసం 50 కిలోలు కూడా ఉండకపోవడంతో ప్రతీ రేషన్ దుకాణాదారుడు క్వింటాళ్ల కొద్ది రేషన్ నెల నెలా నష్టపోవాల్సి వస్తుంది.ఈ ఏడాది ఇప్పటి వరకు 30.764.585 మెట్రిక్ టన్నుల (3,07, 64,585 కిలోల) బియ్యం సరఫరా అయ్యాయంటే దాదాపు 6,15,290 (50 కిలోల) బస్తాల బియ్యం రేషన్ దుకాణాలకు తరలించినట్లు లెక్క. బస్తాకు కిలో తరుగు వస్తుందంటే దాదాపు ఆరు లక్షల 15 వేల 290 కిలోల బియ్యం రేషన్ దుకాణాలకు చేరడం లేదనేది స్పష్టమవుతుంది.

**కోట్ల రూపాయల స్వాహా**

జిల్లాలోని ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి 423 రేషన్ దుకాణాలకు బియ్యం తరలుతుంది. బస్తా తూకంలో దాదాపు కిలో వ్యత్యాసం వస్తుండటంతో ఈ ఏడాది ఇప్పటి వరకు దాదాపు ఆరు లక్షల కిలోలు దుకాణాదారులకు చేరలేదు. ప్రభుత్వం కిలోకు 34 రూపాయల వరకు చెల్లించి మిల్లర్ల వద్ద నుంచి కొనుగోలు చేసి పేదలకు పంచి పెడుతుంటే ఈ ఏడాది ఇప్పటి వరకు దాదాపు రెండు కోట్ల రూపాయల విలువ చేసే లక్షల కిలోల తరుగు బియ్యం ఎక్కడ మాయమవుతుందో అర్థం కావడం లేదు.జిల్లాలోని ఎస్ డబ్ల్యూ ఎస్ గోదాం పాటు కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, జగిత్యాల తదితర జిల్లాల్లోని ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి స్టేజ్ - 1 కాంట్రాక్టర్ లారీల ద్వారా జిల్లాలోని ఆరు ఎంఎల్ఎస్ పాయింట్లకు బియ్యం తీసుకువ స్తుంటారు. ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి 423 రేషన్ దుకాణాలకు తరలిస్తుంటారు.

ఇదంతా బాగానే ఉన్న రేషన్ దుకాణానికి వెళ్లేసరికి బస్తాకు కిలోకి పైగా తరుగు ఎందుకు వస్తుందనేది మిస్టరీగా తయారైంది. ఎస్ డబ్ల్యూసీ గోదాంకు మిల్లరే తక్కువ పెడుతు న్నారా..? సివిల్ సప్లయ్ శాఖ ఇచ్చిన ఆర్ఓ ప్రకారం కాకుండా స్టేజ్ - 1 నుంచి స్టేజ్- 2 కి తక్కువ వస్తుందా..? వ ం ద . ్ య ల ో బస్తాలుమాయమవుతున్నాయా..?ఆర్ఓలో తూకం ప్రకారం బస్తాలు వచ్చినా ఎంఎల్ఎస్ పాయింట్‌ల నుంచి తూకం ప్రకారం కాకుండా బస్తాల ప్రకారం పంపడం వల్ల తరుగు వస్తుందా..? అనేది సంబంధిత శాఖ అధికారులు పరిశీలన చేయాల్సి ఉంది. ఇప్పటి వరకు కోట్ల రూపాయల విలువ చేసే లక్షల కిలోల బియ్యం ఏమైనట్లో పరీక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# తీసుకునేది టూరిస్ట్ పర్మిట్

**- తిప్పేది నగరాల మధ్య**

**- వెలుగుచూస్తున్న ప్రైవేట్.. ట్రావెల్స్.. అక్రమాలు**



**టి మీడియా,డిసెంబర్ 3, అమరావతి బ్యూరో :** పర్యటకులను దేశంలోని ఏ రాష్ట్రానికైనా బస్సుల్లో తీసుకెళ్లేందుకు వీలుగా కేంద్రం వన్ నేషన్ వన్ పర్మిట్ విధానాన్ని తీసుకునివచ్చి ఆలిండియా టూరిస్ట్ పర్మిట్ (ఏఐటీపీ) జారీ అమలు చేస్తుంటే, ప్రైవేటు ట్రావెల్స్ సంస్థలు దీనికి వక్రభాష్యం చెబుతుండటం గమనార్హం. ఆ పర్మిట్?తో చాలా స్టాపుల్లో ప్రయాణికులను ఎక్కించుకొని వివిధ నగరాల మధ్య దర్జాగా బస్సులను యథేచ్ఛగా నడిపేస్తున్నాయి.మోర్త్‌కు ఏపీ రవాణాశాఖ సిఫార్సు: ప్రయాణికులను తీసుకెళ్లేందుకు అనుమతి లేకపోయినాసరే ఆన్‌లైన్‌లో బుకింగ్స్ సైతం నిర్వహిస్తూ వ్యాపారం చేస్తున్నాయి. ఇటువంటి వాటికి చెక్‌పెట్టేందుకు ఏపీ రవాణా శాఖ ప్రయత్నాలు ప్రారంభించింది. పర్యటక అనుమతులతో ప్రయాణికులను తీసుకువెళ్లేందుకు అనుమతించవద్దంటూ రవాణా కమిషనర్ మనీష్‌కుమార్ సిన్హా, కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ (మోర్త్)ను కోరారు.ఈ మేరకు ఏఐటీపీలో పలు మార్పులు, చేర్పులకు సూచనలతో పాటు అభ్యంతరాలను తెలపాలని ఇటీవల మోర్త్ అన్ని రాష్ట్రాల రవాణా శాఖలను కోరింది. దీనికి స్పందనగా ఏపీ రవాణా కమిషనర్ ఇప్పటికే పలు సిఫార్సులను చేశారు.కర్నూలు బస్సు ప్రమాదంతో వెలుగులోకి: కర్నూలు సమీపంలో అక్టోబరు 24న వి-కావేరీ ట్రావెల్స్‌కు చెందిన ఏసీ స్లీపర్ బస్సు దగ్ధమై 19 మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. ఏఐటీపీ తీసుకొని ఆ బస్సు నడుపుతున్నట్లు తర్వాత గుర్తించారు. దాదాపు దీనికి సంబంధించి అన్ని ట్రావెల్స్ సంస్థల బస్సులు ఈ తరహా పర్మిట్?లతోనే ఉన్నట్లు తేలింది.2021లో కేంద్రం తీసుకొచ్చిన నిబంధన ప్రకారం ఏదైనా బస్సు ఏ రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ అయిందో అక్కడి (హోమ్ స్టేట్‌లో) రవాణా శాఖకు పన్ను చెల్లించాలి. ఇతర రాష్ట్రాల్లో కూడా తిరగాలి అనుకుంటే ఆలిండియా టూరిస్ట్ పర్మిట్ కింద త్రైమాసికానికి రూ.90,000 లేదా ఏడాదికి రూ.3 లక్షలు చెల్లించాలి. పర్యటకులను తీసుకెళ్లేందుకే ఈ పర్మిట్ పనిచేస్తుంది.

**సొంత రాష్ట్రానికి వెళ్లడం తప్పనిసరి**

ఏఐటీపీ తీసుకున్న బస్సులు తరచూ సొంత రాష్ట్రానికి (హోమ్ స్టేట్) వెళ్లే నిబంధన అమలు చేయాలని ఏపీ రవాణా కమిషనర్ మోర్త్‌ను కోరారు. గతంలో ఒక బస్సు బయలుదేరే స్థానం లేదా గమ్యస్థానం గానీ హోమ్‌స్టేట్‌లో ఉండాలనే నిబంధన ఒకటి ఉండేది. కానీ ఆ తర్వాత దానిని తొలగించారు. దీంతో ట్రావెల్స్ బస్సులు వేరే రాష్ట్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకొని, అక్కడికి వెళ్లకుండా తెలుగు రాష్ట్రాల్లోనే తిరుగుతున్నాయి.ప్రధానంగా అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ వంటి తదితర రాష్ట్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకున్న బస్సులు పూర్తిగా తెలుగు రాష్ట్రాల్లోనే తిరుగుతూ హోమ్‌స్టేట్‌కు అసలు వెళ్లకపోవడం గమనార్హం. తాజాగా 45 రోజుల్లో ఒకసారైనా ఏఐటీపీ బస్సులు సొంత రాష్ట్రానికి వెళ్లాల్సి ఉంటుందంటూ మోర్త్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నిబంధనకు మద్దతుగా ఏపీ రవాణా శాఖ సిఫార్సు చేసింది.

స్లీపర్ బస్సలు భద్రమేనా? ఏసీ స్లీపర్ బస్సులు ఎంత వరకు భద్రం? వాటి డిజైన్‌లో లోపాలు ఉంటున్నాయా? ఆల్ట్రేషన్ వల్ల ప్రమాదాలు జరిగితే ప్రయాణికులు బయటకు రాలేకపోతున్నారా? వంటి అంశాలపై రవాణాశాఖ అధ్యయనం చేయించనుంది. ఇందుకోసం ఇప్పటికే ఐఐటీ మద్రాస్‌ను సంప్రదించారు. ఆ సంస్థతో గానీ, మరే ఇతర నిపుణులతో గానీ ఏసీ స్లీపర్ బస్సులపై అధ్యయనం చేయించి, ఓ సమగ్ర నివేదిక రూపొందించనున్నారు. దీనిని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మోర్త్‌కు పంపాలని భావిస్తున్నారు.

## ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ పోలీసుల అవగాహన

**టి మీడియా,డిసెంబర్ 3, ఖమ్మం**

ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని ఖమ్మం ట్రాఫిక్ సిఐ సత్యనారాయణ అన్నారు. ఖమ్మంలోని ఆటో స్టాండ్ వద్ద డ్రైవర్లకు పలు అంశాలపై ట్రాఫిక్ పోలీసులు అవగాహన కల్పించారు. ఆటోలో ఎక్కువ మందిని ఎక్కించుకోవద్దని, డ్రైవర్ సీటు పక్కన ప్రయాణికులు కూర్చోరాదని అన్నారు. ఆటోను కండిషన్‌లో ఉంచుకునేలా చూసుకోవాలన్నారు. ఎక్కడైనా ప్రమాదం జరిగితే వారిని ఫస్ట్ ఎయిడ్ నిమిత్తం ఆసుపత్రులకు తరలించి మానవత్వం చూపించాలన్నారు. ఆటోలకు హైఓల్టేజీ బల్బులు అమర్చి ఎదురుగా వచ్చే వారికి ఇబ్బందులు కలిగించవద్దన్నారు. ప్రయాణికులు ఇబ్బందులకు గురైతే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని, ఆటో డ్రైవర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పాతబస్తీలో కలకలం.. ఆటోలో మృతదేహాలు

### -ఘటనా స్థలంలో డ్రగ్స్ ఇంజెక్షన్లు



**టి మీడియా,డిసెంబర్ 3, హైదరాబాద్:** చంద్రాయణగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని రుమాన్ రెస్టారెంట్ ముందు ఆపి ఉంచిన ఆటోలో బుధవారం ఉదయం రెండు మృతదేహాలు లభ్యమయ్యాయి. దీంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రాథమిక తనిఖీలు నిర్వహించారు. మృతులను జహంగీర్, ఇర్ఫాన్‌గా గుర్తించారు. ఇద్దరూ ఒకే ప్రాంతానికి చెందినవారిగా తేల్చారు. మృతదేహాలపై ఎలాంటి గాయాలు కనిపించలేదని పోలీసులు తెలిపారు.ప్రాథమిక దర్యాప్తులో, స్టెరాయిడ్ల అధిక మోతాదు కారణంగా ఇద్దరూ మరణించి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. ఇద్దరు యువకులు ఇటీవల కొన్ని బాడీబిల్డింగ్ పదార్థాలను ఉపయోగిస్తున్నారని తెలిసింది. ఘటనాస్థలంలో డ్రగ్స్ ఇంజెక్షన్లు, ఖాళీ సిరంజిలు గుర్తించినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న చాంద్రాయణగుట్ట పోలీసులు మృతదేహాలను శవపరీక్ష కోసం ఉస్మానియా జనరల్ ఆసుపత్రికి తరలించారు. వైద్య నివేదిక తర్వాత మరణానికి ఖచ్చితమైన కారణం నిర్ధారించబడుతుందని పోలీసులు పేర్కొన్నారు.

## బీజేపీ అభ్యర్థి ఆత్మహత్య కలకలం

### -హత్యా లేక ఆత్మహత్య అనే కోణందర్యాప్తు




**టి మీడియా,డిసెంబర్ 3, హైదరాబాద్:** వేధింపుల ఆరోపణలో వార్డు ఎన్నికల్లో ఫోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థి ఆత్మహత్య కలకలం రేపుతోంది. గ్రామ పంచాయతీ ఎన్నికల వేళ రంగారెడ్డి జిల్లాలో కంసాన్ పల్లిలో తీవ్ర విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఆవ శేఖర్ కంసాన్ పల్లి 4వ వార్డు బీజేపీ అభ్యర్థిగా పోటో చేస్తున్నాడు. ఈ క్రమంలోనే నామినేషన్ వేశాడు. గత నాలుగు రోజులుగా నామినేషన్ విత్ డ్రా చేసుకోవాలని కొందరు తీవ్రంగా ఒత్తిడి తెచ్చినట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఫోటీ నుంచి తప్పుకోకపోతే అక్రమ కేసులు పెడతామని బెదిరించినట్లు తెలుస్తోంది. షాద్ నగర్ శివారులోని సోలిపూర్ రైల్వే వంతెన వద్ద శేఖర్ విగతజీవిగా పడిఉండడంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని శేఖర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహబూబ్ నగర్ ఆస్పత్రికి తరలించారు. హత్యా? లేకు ఆత్మహత్య? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. శేఖర్ మృతి పట్ల కంపాన్ పల్లిలో బాధిత కుటుంబసభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శేఖర్ పై ఒత్తిడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అతని మద్దతుదారులు, కుటుంబసభ్యులు, గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణలో గ్రామపంచాయతీ ఎన్నికల సందడి నెలకొంది. పలు జిల్లాల్లో నామినేషన్ వేసిన అభ్యర్థులను తమ నామినేషన్ ఉపసంహరించుకోవాలని ఒత్తిళ్ల వస్తున్నట్టు బాధితులు చెబుతున్నారు.

## మార్నింగ్ వాక్ తో మొదలు - రాత్రి వరకు ప్రచారం

### - సేవకున్ని అనే నినాదం తో ముందుకు.



**టీ మీడియా,డిసెంబర్ 3, అశ్వాపురం:**అశ్వాపురం పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సదర్ లాల్ ప్రచారంలో తనకలవాటైన ముద్రతో దూసుకు వెళ్తున్నారు.ప్రతీ వార్డు తిరుగుతూ ఇంతకు ముందు పది సంవత్సరాల అవినీతి, బంధు ప్రీతి కి ఆస్కారం లేకుండా ఏవిధంగా నైతే గ్రామంలో అభివృద్ధి చేసామో అదే అభివృద్ధి కొనసాగిస్తామని, అభివృధి నే ఏకైక అజెండా గా ముందుకు సాగేందుకు గ్రామ ప్రజలు తమ అమూల్యమైన ఓటును తనకు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని, ఈసారి అజెండా పంచాయతీ కి నూతన భవన నిర్మాణం, మిగిలిన అతికొద్ది రోడ్లు, మురుగు కాలువల డ్రెయిన్లు అని తెలుపుతూ ప్రజలకి వివరిస్తూ ముందుకు సాగుతున్నారు.తెలంగాణా రాష్ట్ర రెవెన్యూ మరియు గృహ నిర్మాణ శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శాసన సభ్యులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మరియు డి సి సి బి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య గారి ఆదేశాలతో గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇస్తున్నారు.ప్రలోభాలకు లొంగొద్దని పనిచేసే నాయకుడిని స్వార్థం లేని నాయకుడిని ఎన్నుకోవాలని ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత,వార్డు అభ్యర్థులు వేములపల్లి అశ్రిత,కొమరం కౌసల్య,గుర్రం త్రివేణి, చిట్టూరి భాస్కర్, నూకల లింగయ్య,సవలం అనిల్,నాయకులు వేములపల్లి రమేష్, షేక్ ఖధీర్,బూతం వెంకటేశ్వర్లు,తాడబోయిన వెంకటేశ్వర్లు,వలబోజు మురళీకృష్ణ, టీ డీ పి వాసు,ఇలాసాగరపు వరప్రసాద్, హరీష్, చుంచు ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.





## నేల చూపులు చూస్తున్న నిఘా నేత్రాలు

**టీ మీడియా,డిసెంబర్ 3:ఎండపల్లి:**మండల కేంద్రంలోని చౌరస్తాలో సిసి కేమేరాలు నిరుపయోగంగా మారినేలచూపులుచూస్తున్నాయి.కూడలిలో ఏర్పాటు చేసిన సీసీకెమెరాలుపనిచేయకపోవడంపై ఎండపల్లి గ్రామస్థులు తీవ్రఆందోళనవ్యక్తంచేస్తున్నారు. చాలా సందర్భాలల్లో పోలీస్ ఉన్నతాధికారులు నిఘా నేత్రాలను ఉద్దేశించి మాట్లాడుతూ ఒక్క నిఘా నేత్రం వంద మంది పోలీస్ లతోసమానమనిచెబుతువుంటారు.కాని అలాంటి నిఘా నేత్రాలను రక్షించుకోవాల్సిన బాద్యతఅధికారులుమరిచారు.పోలీసులతో సమానమైన నిఘా నేత్రాలునిరుపయోగంగాఉండటం వలనశాంతిభద్రతలకు సమస్యగామారుతోందని, ఇదిఅకతాయిలకు, నేరస్థులకుఅను కూలంగామారుతోందని ప్రజలువాపోతున్నారు. గ్రామానికఅత్యంత ముఖ్యమైనచౌరస్తా కూడలిలోనేపరిస్థితి నెలకొందని ఈచౌరస్తానుండి, రాజారాంపల్లి,జగిత్యాల,కొండాపూర్, జగదీప్పేట్, చర్లపల్లి, వెల్గటూర్, అంబర్‌పేట్ మీదుగా రాజీవ్ రహదారికి చేరుకోవడానికి ఇది ప్రధానమార్గంగాఉంది.నేరస్తులు నేరాలుచేసిసులభంగాఈప్రధానరహదారిల ద్వారాపారిపోవడానికి నిఘాలోపం దోహదపడుతుందని గ్రామస్థులుఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతంఎన్నికలవాతావరణం నెలకొన్ననేపథ్యంలో ఈసమస్య మరింత ఆందోళన కలిగిస్తోందని, రాజకీయ ప్రత్యర్థుల మధ్య ఘర్షణలు చోటుచేసుకునే అవకాశం ఉంటుందని,సంఘ విద్రోహ శక్తులు నిఘా లోపాన్ని అదునుగాతీసుకునిదాడులు,చట్ట వ్యతిరేకకార్యకలాపాలకు పాల్పడే అవకాశంఉంటుందని గ్రామ ప్రజలు వాపోతున్నారు. రోజురోజుకూ పెరుగుతున్న నేరాలను అరికట్టడంలో నేరస్థులను పట్టుకోవడంలో పోలీస్ అధికారులకు సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని అలాంటి సీసీ కెమెరాలు పనిచేయకపోవడంపోలీసులనిఘావైఫల్యాన్ని తెలియజేస్తుందని గ్రామస్తులువిమర్శించారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి,పనిచేయని సీసీ కెమెరాలను తొలగించి వాటి స్థానంలో కొత్త సీసీ కెమెరాలు అమర్చి నేరాలను అరికట్టాలనిపోలీస్ ఉన్నతాధికారులను గ్రామస్థులు వేడుకుంటున్నారు.




## టేబుల్ టెన్నిస్ పోటీల్లో తృతీయ స్థానం

**టీ మీడియా, డిసెంబర్ 03, పెద్దపల్లి:**రాష్ట్రస్థాయి ఉమెన్ టేబుల్ టెన్నిస్ పోటీలలో పెద్దపల్లి జిల్లా ఉమెన్ జట్టు తృతీయ స్థానం సాధించింది. హైదరాబాదులోని మోహినాబాద్ ఫైర్ఫాక్స్ స్పోర్ట్స్,రిసార్ట్ లో నవంబర్ 28,29,30 తేదీల్లో నిర్వహించిన 12 వ తెలంగాణ రాష్ట్రస్థాయి,ఇంటర్ డిస్టిక్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్షిప్ పోటీలలో ప్రతిభ చాటిన పెద్దపల్లి జిల్లా ఉమెన్ జట్టు వివిధ జట్ల పై విజయం సాధించి సెమీఫైనల్ లో హైదరాబాద్ తో తలపడి ఓడిపోయి తృతీయ స్థానంలో నిలిచింది. విజయం సాధించిన జట్టును పెద్దపల్లి జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు కోడం అజయ్, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్, ప్రధాన కార్యదర్శి బొల్లి సత్యనారాయణ, అసోసియేషన్ సభ్యులు పల్ల సురేష్,దాసరి రమేష్,ఎస్కే ఇక్బాల్,ప్రణయ్,తిరుపతి లు అభినందించారు.

# అనుమతిలేని హోర్డింగ్‌లు

### -రోజుకు రూ.50 వేల జరిమానా

### -సవరించిన నిబంధనలపై మార్గదర్శకాలు జారీ



**టి మీడియా,డిసెంబర్ 3, విజయవాడ బ్యూరో :** ఏపీలో ప్రధాన కూడళ్లు, ప్రదేశాల్లో అనుమతులు తీసుకోకుండా, పట్టణ స్థానిక సంస్థలకు ఫీజు చెల్లించకుండా హోర్డింగులు, ఫ్లెక్సీలు పెడతామంటే ఇకపై కుదరదు. కచ్చితంగా లైసెన్సులు తీసుకుని నిర్దేశించిన ఫీజులు చెల్లించాల్సిందే. అలాంటి హోర్డింగులు, ఫ్లెక్సీలనే అనుమతిస్తారు.

**రోజుకు రూ.50 వేల జరిమానా**

అనుమతుల్లేని హోర్డింగులపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించనుంది. ఇలాంటివాటిపై రోజుకు రూ.50,000 చొప్పున జరిమానా విధించనుంది. ఉల్లంఘన పునరావృతమైతే సంబంధిత ఏజెన్సీ అనుమతులు రద్దు చేయనుంది. ఈ మేరకు హోర్డింగులు, ఇతర ప్రకటనల బోర్డుల నియంత్రణ నిబంధనలను రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ సవరించింది. ఈ శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్‌కుమార్ మంగళవారం ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను జారీ చేశారు.

**మూడేళ్లకోసారి లైసెన్సు**

నగరాలు, పట్టణాల్లో పెట్టే హోర్డింగులకు పుర, నగరపాలక సంస్థలు, నగర పంచాయతీల నుంచి అనుమతులు తప్పనిసరిగా ఉండి తీరాలి. లైసెన్సు మూడేళ్లపాటు అమల్లో ఉంటుంది. ఆ తర్వాత మరలా పునరుద్ధరించుకోవాలి. 30 రోజులకు తాత్కాలిక లైసెన్సులను కూడా జారీ చేస్తారు. హోర్డింగుపై అనుమతి నంబరు, ప్రింటర్ వివరాలు, సంప్రదించాల్సిన ఫోన్ నంబరు విధిగా ముద్రించాలి. అవసరమైతే జీఎస్టీ నంబరును కూడా ఇవ్వాలి.

**45 రోజుల్లో అందుబాటులోకి రానున్న పోర్టల్**

హోర్డింగుల ఏర్పాటుకు అనుమతులిచ్చేందుకు 45 రోజుల్లో పోర్టల్ ప్రారంభించనున్నారు. లైసెన్సుకు దరఖాస్తు, లైసెన్సుల పునరుద్ధరణ, ఫీజుల చెల్లింపులు పోర్టల్ ద్వారా చేయవచ్చు.

**హోర్డింగ్? నిషేధ ప్రాంతాలు**

దేవాలయాలు, మసీదులు, చర్చిలు, విగ్రహాల సమీపంలో, అదే విధంగా పాఠశాలలు, ఆసుపత్రులు, ప్రభుత్వం కార్యాలయాల్లో హోర్డింగులు నిషేధం. అంతేకాకుండా ట్రాఫిక్ కూడళ్లు, వాహనాల రాకపోకలకు అడ్డంగా ఉన్న చోట్ల సైతం నిషేధం విధించారు. దీంతో పాటు వారసత్వ భవనాలు, పురావస్తు ప్రాంతాలు, రహదారుల మధ్యలో (మీడియన్లు), వంతెనలు, రైల్ క్రాసింగ్‌ల వంటి చోట్ల కూడా నిషేధం ఉంది.

**ఇటువంటి వాటికి అనుమతుల్లేవు**

అసభ్యత,పొగాకు, మద్యం, మత్తు పదార్థాలు,విద్వేషపూరితమైనవి, కుల మతాలను అవమానించేవి.

**ఏటా రూ.200 కోట్లకు పైగా ఆదాయం**

ఏపీ వ్యాప్తంగా హోర్డింగులపై ఇప్పుడు ఏటా వస్తున్న రూ.100-150 కోట్ల ఆదాయం దీని ద్వారా రూ.200 కోట్లకు పైగా పెరుగుతుందని అంచనా. వ్యక్తిగతంగా హోర్డింగులు, ఫ్లెక్సీలను పెట్టుకోవాలనుకునే వారికి సైతం పట్టణ స్థానిక సంస్థలు నిర్దేశించిన ఫీజులు వసూలు చేసి తాత్కాలిక అనుమతులను ఇస్తాయి.అంతేకాకుండా అనుమతులు తీసుకోకుండా పెట్టే హోర్డింగులు, ఫ్లెక్సీల నియంత్రణకు ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థ అందుబాటులోకి రానుంది. హోర్డింగుల ద్వారా ట్రాఫిక్‌కు అంతరాయం కలిగినా, ప్రమాదకరమైన ప్రాంతాల్లో పెట్టినా అలాంటి వాటిని గుర్తించి తొలగిస్తారు. నిరభ్యంతర ప్రాంతాల్లోనే వాటి ఏర్పాటుకు అనుమతిస్తారు.

**గతంలో సైతం**

**అక్రమంగా** ఏర్పాటు చేస్తున్న హోర్డింగ్‌లు, బ్యానర్లను తొలగించడంలో అధికారులు విఫలమయ్యారంటూ డాక్టర్ అగరాల ఈశ్వర్‌రెడ్డి 2018లో హైకోర్టులో పిల్ వేశారు. ఇటీవల విచారణ జరిపిన ధర్మాసనం నగరాలు, పట్టణాలు ఉన్నది విచ్చలవిడిగా హోర్డింగ్‌లు ఏర్పాటు చేయడానికి కాదని ఘాటుగా వ్యాఖ్యానించింది. వీటి వల్ల ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని వెల్లడించింది. వీటిని నియంత్రించాలని పేర్కొన్న సంగతి తెలిసిందే.

## కుప్పకూలిన రెవెన్యూ

పరిష్కరించి ప్రజల సంతృప్తికి తొలి అడుగు వేశాం. ధరణి పోర్టల్ బాధ్యతలను ప్రభుత్వ సంస్థలకు అప్పగిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ధరణి పోర్టల్ నిర్వహణను టెరాసిస్ అనే విదేశీ సంస్థ నుంచి కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎన్ఐసికి అప్పగించడం జరిగింది. ఈ నిర్ణయం వల్ల తెలంగాణ రైతుల కోటీ 56 లక్షల ఎకరాల భూమి వివరాలు ఇప్పుడు సురక్షితమైన స్వదేశీ సంస్థ పరిధిలోకి వచ్చాయి. రాష్ట్రంలో రెవెన్యూ సేవలను సరళీకృతం చేయడం, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు దశల వారీగా భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగింది. అధికారులే ప్రజల వద్దకు వెళ్లి సమస్యలపై దరఖాస్తులను తీసుకోవడం జరిగింది. ఏప్రిల్ 17వ తేదీ నుంచి జూన్ 20వ తేదీ వరకు మూడు విడతలుగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించగా దాదాపు 9 లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. వీరందరికీ నోటీసులు జారీ చేసి దరఖాస్తులు పరిష్కరిస్తున్నామని అన్నారు. అధికారంలోకి వస్తే గ్రామాలలో రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరిస్తామని ఇచ్చిన మాటను నిలబెట్టుకొని 10,954 రెవెన్యూ గ్రామాలను క్లస్టర్ వారీగా విభజించి జీపీవోలను నియమించడం జరిగింది. అవసరమైన యంత్రాంగాన్ని సమకూర్చుకునే ప్రక్రియలో ఖాళీగా ఉన్న సర్వేయర్ పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టడంతోపాటు లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలను కూడా అందుబాటులోకి తీసుకువచ్చాం. భువిస్తార్ణాన్ని బట్టి ప్రతి మండలానికి 4 నుంచి 6గురు లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమిస్తున్నాం. ఇప్పటికే దాదాపు నాలుగు వేల మందికి శిక్షణ ఇచ్చి లైసెన్స్‌లు జారీ చేశాం. డిసెంబర్ నెల నుంచి మరో మూడు వేల మంది లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఆస్తుల రిజిస్ట్రేషన్ కోసం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు వచ్చి గంటల తరబడి చెట్లకింద నిరీక్షించే పరిస్థితికి స్లాట్ బుకింగ్ ద్వారా తెరదించాం. రాష్ట్రంలోని 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో మూడు దశల్లో ఈ స్లాట్ బుకింగ్‌ను ప్రవేశపెట్టడమేగాక ఆధార్ - ఈ సంతకం కూడా అమలు చేసి ప్రజల డబ్బు, సమయం ఆదా చేశాం. ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా కార్పొరేట్ స్థాయిలో సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను దశల వారీగా నిర్మించాలని నిర్ణయించాం. హిల్ట్ పాలసీపై స్పందిస్తూ నోరుందని ఏదిపడితే అది మాట్లాడుతున్నారు. ఆనాడు ప్రభుత్వంలో ఎమ్ఎయూడీ మంత్రిగా ఆయనకు నచ్చిన వారికి ముడుపులు చెల్లించిన వారికి ల్యాండ్ కన్వర్షన్ చేశారు. వారికి అవసరమైన ప్రాంతాలను రెసిడెన్షియల్ ప్రాంతాలుగా మార్చారు. మేం అలా చేయలేదు. పారదర్శకంగా క్యాబినెట్ తీర్మానం చేశాం. ఆనాడు కన్వర్షన్ చేసిన ల్యాండ్ వివరాల చిట్టాను విప్పుతామన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్ గారు, స్టాంప్స్ రిజిస్ట్రేషన్ శాఖ కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు గారు తదితరులు పాల్గొన్నారు.



## స్వాములను సన్మానించిన ఆలయ కమిటీ

**టీ మీడియా, డిసెంబర్ 3 ,పెబ్బేరు :**పెబ్బేరు నుంచి గత నెల లో ఇరుముడి కట్టుకొని శబరిమలై వరకు మహా పాదయాత్ర గా వెళ్లిన అరవింద్ స్వామిని కార్తీక్ స్వాములు పాదయాత్రతో 30 రోజులపాటు శబరిమలై వరకు నడుచుకుంటూ వెళ్లి స్వామివారిని దర్శించుకుని నేడు పెబ్బేరు ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయం కు రాగా వారు చేసిన యాత్ర విశేషాలు ముచ్చటించి కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. వారి అనుకున్న కోరికలు నెరవేరి అయ్యప్ప స్వామి అనుగ్రహం వారిపై వారి కుటుంబ పై ఉండాలని అయ్యప్ప స్వాములు దీవించారు ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి వడ్డే ఈశ్వర్ గురుస్వామి, తిమ్మాపూర్ నారాయణ గురు స్వామి వీర బొజ్జా గురుస్వామి మేకల ఎల్లయ్య గురుస్వామి సత్యానంద రెడ్డి గురు స్వామి జి బాలవర్ధన్ గురు స్వామి టి ఎన్ ఎల్లారెడ్డి గురు స్వామి తదితర అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.



## దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలి

### ఎంఈఓ రాందాస్

**టి మీడియా, డిసెంబర్ 3 ,నెల్లికుదురు**:దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో అన్ని రంగాల్లో రాణించాలని మండల విద్యాశాఖ అధికారి ఏ రాందాస్ అన్నారు.మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన సైద్ధాంతిక భౌతిక శాస్త్రవేత్త స్టీఫెన్ విలియం హాకింగ్ దివ్యాంగుడై వీల్ చేరికే పరిమితమైనప్పటికీ ఎన్నో పరిశోధనలు చేసిన మహోన్నత వ్యక్తి అని ఆయన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.అనంతరం దివ్యాంగులకు పరీక్ష ఫ్యాడ్లు,పెన్నులు,స్వీట్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో పిఎస్ టీచర్ ఉపేందర్,ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల ఉపాధ్యాయుడు సిహెచ్ ప్రవీణ్,ఐఇఆర్పి పెరుమాండ్ల యాకయ్య,మండల ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ మస్కపురి సుధాకర్,సిఆర్పిలు బొడ్డు వీరస్వామి,బైరు కవిత,జంపాల కవిత తదితరులు పాల్గొన్నారు.

## మూడు శాఖల సమాచారంతో యాప్

ధరణీ దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఆ తర్వాత మరో నాలుగు లక్షల దరఖాస్తులు వచ్చాయి. వీటన్నింటినీ పరిష్కరించి ప్రజల సంతృప్తికి తొలి అడుగు వేశాం. ధరణి పోర్టల్ బాధ్యతలను ప్రభుత్వ సంస్థలకు అప్పగిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ధరణి పోర్టల్ నిర్వహణను టెరాసిస్ అనే విదేశీ సంస్థ నుంచి కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎన్ఐసికి అప్పగించడం జరిగింది. ఈ నిర్ణయం వల్ల తెలంగాణ రైతుల కోటీ 56 లక్షల ఎకరాల భూమి వివరాలు ఇప్పుడు సురక్షితమైన స్వదేశీ సంస్థ పరిధిలోకి వచ్చాయి.రాష్ట్రంలో రెవెన్యూ సేవలను సరళీకృతం చేయడం, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు దశల వారీగా భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగింది. అధికారులే ప్రజల వద్దకు వెళ్లి సమస్యలపై దరఖాస్తులను తీసుకోవడం జరిగింది. ఏప్రిల్ 17వ తేదీ నుంచి జూన్ 20వ తేదీ వరకు మూడు విడతలుగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించగా దాదాపు 9 లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. వీరందరికీ నోటీసులు జారీ చేసి దరఖాస్తులు పరిష్కరిస్తున్నామని అన్నారు.అధికారంలోకి వస్తే గ్రామాలలో రెవెన్యూ వ్యవస్థనుపునరుద్ధరిస్తామని ఇచ్చిన మాటను నిలబెట్టుకొని 10,954 రెవెన్యూ గ్రామాలను క్లస్టర్ వారీగా విభజించి జీపీవోలను నియమించడం జరిగింది. అవసరమైనయంత్రాంగాన్నిసమకూర్చుకునే ప్రక్రియలో ఖాళీగా ఉన్న సర్వేయర్ పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టడంతోపాటు లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలను కూడా అందుబాటులోకి తీసుకువచ్చాం. భువిస్తార్ణాన్ని బట్టి ప్రతి మండలానికి 4 నుంచి 6గురు లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమిస్తున్నాం. ఇప్పటికే దాదాపు నాలుగు వేల మందికి శిక్షణ ఇచ్చి లైసెన్స్‌లు జారీ చేశాం. డిసెంబర్ నెల నుంచి మరో మూడు వేల మంది లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఆస్తుల రిజిస్ట్రేషన్ కోసం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు వచ్చి గంటల తరబడి చెట్లకింద నిరీక్షించే పరిస్థితికి స్లాట్ బుకింగ్ ద్వారా తెరదించాం. రాష్ట్రంలోని 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో మూడు దశల్లో ఈ స్లాట్ బుకింగ్‌ను ప్రవేశపెట్టడమేగాక ఆధార్ - ఈ సంతకం కూడా అమలు చేసి ప్రజల డబ్బు, సమయం ఆదా చేశాం. ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా కార్పొరేట్ స్థాయిలో సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను దశల వారీగా నిర్మించాలని నిర్ణయించాం. హిల్ట్ పాలసీపై స్పందిస్తూ నోరుందని ఏదిపడితే అది మాట్లాడుతున్నారు. ఆనాడు ప్రభుత్వంలో ఎమ్ఎయూడీ మంత్రిగా ఆయనకు నచ్చిన వారికి ముడుపులు చెల్లించిన వారికి ల్యాండ్ కన్వర్షన్ చేశారు. వారికి అవసరమైన ప్రాంతాలను రెసిడెన్షియల్ ప్రాంతాలుగా మార్చారు. మేం అలా చేయలేదు. పారదర్శకంగా క్యాబినెట్ తీర్మానం చేశాం. ఆనాడు కన్వర్షన్ చేసిన ల్యాండ్ వివరాల చిట్టాను విప్పుతామన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్ గారు, స్టాంప్స్ %డ% రిజిస్ట్రేషన్ శాఖ కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు గారు తదితరులు పాల్గొన్నారు.

# మన్మోహన్ ప్రధానిగా

మంత్రులతో పాటు లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీని కూడా సీఎం ఆహ్వానించారు. కాగా, మంగళవారం రాత్రి ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేను సీఎం రేవంత్‌రెడ్డి కలిసి గ్లోబల్ సమిట్‌కు రావాలని అందజేసిన సంగతి తెలిసిందే.

### ఆయనలా మీరూ మాకు సహకరించండి

మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు గుజరాత్‌కు మద్దతిచ్చారని సీఎం రేవంత్? రెడ్డి మోదీకి గుర్తుచేశారు. మన్మోహన్ మద్దతుతో గుజరాత్ మోడల్ రూపొందించారని మోదీతో రేవంత్ చెప్పారు. మోదీ దీనికి బదులిస్తూ మన్మోహన్ ప్రధానిగా ఉన్నప్పుడు గుజరాత్? అభివృద్ధికి సహకరించారని అన్నారు. మన్మోహన్ గుజరాత్ మోడల్‌కు సహకరించినట్లు తెలంగాణకు మీరూ సహకరించాలని రేవంత్ మోదీని కోరారు. కేంద్రం సహకారంతో తెలంగాణ మోడల్ సృష్టిస్తామని ప్రధానితో రేవంత్ చెప్పారు. తెలంగాణకు తప్పనిసరిగా అవసరమైన సహకారాన్ని అందిస్తామని మోదీ హామీ ఇచ్చారు.

**అభివృద్ధికి నిధులు కేటాయించండి**

సీఎం రేవంత్‌రెడ్డి పలు అంశాలపై ప్రధాని మోదీకి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్-బెంగళూరు-చెన్నైలను కలుపుతూ బుల్లెట్ రైలు ప్రాజెక్టు ఇవ్వాలని కోరారు. హైదరాబాద్ మెట్రో రైలు రెండోదశ విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్డు దక్షిణ ప్రాజెక్టుకు అనుమతులు, నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఓఆర్ఆర్‌ను ఆర్ఆర్ఆర్‌కు అనుసంధానించే రేడియల్ రోడ్ల అభివృద్ధి చేసేందుకు నిధులు కావాలని అడిగారు.

# ఎయిర్ పోర్ట్‌కు

సీఎం రేవంత్ రెడ్డి అదిలాబాద్ పర్యటనలో భాగంగా ఆదివాసి సమస్యలపై స్పందించాలని, చట్టబద్ధతలేని లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని, జీవో నంబర్ 3ని పునరుద్ధించాలని, ఆదివాసి గూడెలల్లో విద్య వైద్యం రోడ్డు తాగునీరు వంటి సమస్యలపై స్పందించవలసిన అవసరం ఎంతైన ఉందని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సలాం వరుణ్, జిల్లా సలహాదారుడు పెందోర్ దీపక్, మండల అధ్యక్షుడు కనక హన్మంత్ రావ్, ఉపాధ్యక్షుడు మెస్రం మోతిరామ్ తదితరులున్నారు.



## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన సీఈవో

**టి మీడియా, డిసెంబర్ 3 కారేపల్లి**

గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి మూడో విడత పోలింగ్ జరుగుతున్న సింగరేణి మండలంలో బుధవారం నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైంది. మండలంలోని నామినేషన్ కేంద్రాలను జిల్లా పరిషత్ సీఈఓ దీక్షారైన సందర్శించి, నామినేషన్ ప్రక్రియను పరిశీలించారు. భాగ్యనగర్ తండా సీతారాంపురం కోమట్ల గూడెం నామినేషన్ కేంద్రాలను సీఈవో తనిఖీ చేసి ఎన్నికల రిటర్నింగ్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో మాట్లాడారు. నామినేషన్ల స్వీకరణపై అధికారులకు సూచనలు ఇచ్చారు. సీఈఓ వెంట ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్, కారేపల్లి ఎస్ఐ బైరు గోపిలు ఉన్నారు.